కర్నూలు | నంద్యాల
వార్త
31 మే , 2023 బుధవారం పేజీలు 4

# ప్రపంచ దేశాలకు భారతదేశాన్ని బాస్‌గా నిలిపిన ఘనత మన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దే..!



**కర్నూలు విద్య, మే 30, ప్రభాతవార్త:** ప్రపంచ దేశాలకు భారతదేశాన్ని బాస్‌గా నిలిపిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కిందని రాజ్యసభ మాజీ సభ్యులు టిజీ వెంకటేష్ అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ప్రపంచాన్ని ఐదు, ఆరు దేశాలు శాసించేవని, కానీ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రధానిగా నరేంద్రమోధీ బాధ్యతలు స్వీకరించాక ఆదేశాలకు కూడ మన దేశాన్ని బాస్‌గా నిలిపిన ఘనత ఆయనకే దక్కిందని వివరించారు. గతంలో కేంద్రంలో అధికారంలో వున్న ప్రభుత్వాలు ప్రపంచ దేశాల్లో మన దేశ గౌరవాన్ని తగ్గించేలా పరిపాలించాయని, కానీ బిజెపి ప్రభుత్వం మాత్రం మన దేశ గౌరవాన్ని పెంచే విధంగా ముందుకు సాగుతుందని చెప్పారు. బిజెపి ప్రభుత్వ హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరించారు. దేశంలో మైనార్టీలకు రాజ్యాంగం ప్రకారం హక్కులున్నాయని కానీ మెజార్టీ వర్గాల్లో కూడ పేదలున్నారని వారిని కూడ ముందుకు తీసుకెళ్లె దిశగా బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలకు సంస్కృతి సాంప్రదాయాలు ఉంటాయని వాటిని కాపాడాల్సిన బాధ్యత అక్కడి ప్రభుత్వాలపై ఉందన్న విషయాన్ని ప్రతిఒక్కరు గమనించాలన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు ఇచ్చేకంటే 25 శాతం అదనంగా గృహనిర్మాన పథకాన్ని మన రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసిందన్నారు. యువశక్తి పథకం ద్వారా యువత అభివృద్ధికి అన్ని విధాల కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. సమావేశంలో బిజెపి నాయకులు డా. వినుషా రెడ్డి, పోలంకి రామస్వామి, కాశీ విశ్వనాథ్, కాలంగి నరసింహావర్మ పాల్గొన్నారు.

## నకిలీ విక్రయ దుకాణాలపై దాడులు ముమ్మరం చేయండి

**- ఫిర్యాదులు వస్తే అధికారులపై చర్యలు : జిల్లా కలెక్టరు**



**నంద్యాల, మే 30, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోకుండా విత్తన విక్రయ దుకాణాలపై దాడులు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సమూన్ వ్యవసాయ అధికారులను అదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో నకిలీ విత్తనాల కట్టడిపై జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జేసి టి నిశాంతితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో అరికట్టెందుకు దాడులు ముమ్మరం చేయాలని వ్యవసాయ అధికారులను అదేశించారు. మండలస్థాయిలో వ్యవసాయ అధికారి, పోలీస్, రెవిన్యూ అధికారులతో బృందాలు ఏర్పాటు చేసుకొని నకిలీ విత్తన కేంద్రాలపై దాడులు చేయాలన్నారు. సీడ్‌యాక్టు నిబంధనలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. గత ఏడాది నకిలీ విత్తనాలకు సంబంధించి అనేక ఫిర్యాదులు వచ్చాయని ఈసంవత్సరం పునరావృతం కాకుండా బృందాలు బాధ్యత వహించాలన్నారు. రైతుల నుంచి ఏ ఒక్క ఫిర్యాదు వచ్చినా అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా దుకాణాలపై అకస్మిక దాడులు చేయాలనా న్నరు. జిల్లాలోని విత్తన విక్రయ కేంద్రాలు ఎరువుల దుకాణాల జాబితాలను తమకు అందజేయాలని జిల్లా వ్యవసాయ అధకారి మోహన్‌రావును ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశించారు. రైతులు వ్యవసాయాన్ని నమ్ముకొని పెట్టుబడి పెట్టి అరుగాలం శ్రమిస్తున్నారని వారు నష్టపోకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అదేశించారు. సమావేశంలో అన్ని మండలాల వ్యవసాయశాఖ ఏడిలు, వ్యవసాయ అధికారులు, డీఎస్పీలు, తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.

## - ముంగారి పంటలకు ముందుగానే దుక్కులు..
## - దుక్కులు, విత్తనాలు, ఎరువులతో సాగుకు సిద్ధంగా రైతన్న..
## - ముందస్తు వర్షాలపైనే ఆశలు

కోసిగి, ప్రభాతవార్త :



రైతన్నలు ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యారు.. జూన్ మొదటి వారం నుండి 'ముంగారు' సేద్యం ప్రారంభం కానుండగా.. ఇప్పటికే పొలాలన్నీ సిద్ధం చేసుకున్నారు..జూన్ నెల నుంచి సెప్టెంబరు నెల వరకు మొదటి నాలుగు నెలలను ఖరీఫ్‌గా పరిగణిస్తుండగా.. వర్షాధార ప్రాంతాలకు ఈ ఖరీఫ్ చాలా కీలకం. మొదటి నాలుగు నెలల కాలంలో 338 మి.మీగా సాధారణ వర్షపాతం కురువాల్సి ఉంటుంది..ఈ వర్షాలపై లక్షలాది ఎకరాల ఖరీఫ్ పంటలు ఆధారపడి ఉంటుంది.. ఈ సారి ఖరీఫ్‌లో అన్ని పంటలు కలిపి 6 నుంచి 7 లక్షల హెక్టార్లల్లో సాగులోకి వస్తాయని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు... అందులో ప్రధాన పంట వేరుశనగ 4 లక్షల హెక్టార్లులో సాగవుతుందని లెక్కలు కట్టారు..

• వివరాలు 2లో

# ముంగారు..హుషారు..!

## ఉపాధి హామీ.. కూలీలను సమీకరించాలి

**: ఆన్లైన్ హాజరు తప్పనిసరి ...జిల్లా కలెక్టర్**



**కర్నూలు, మే 30, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పనులకు కూలీలను పూర్తి స్థాయిలో సమీకరించాలని ఏపిడిలు, ఎంపిడిఓలను జిల్లా కలెక్టర్ డా. జి. సృజన ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో డ్వామా, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు పడుతున్నాయని కారణాలు చెప్పకుండా మండలాలకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఒకవేళ వర్షాల వల్ల ఒక రోజు ఇబ్బంది కలిగితే రెండవ రోజు ముందు రోజు చేయాల్సి న పనిని కలుపుకొని పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి తక్కువ శాతం పనిదినాలు జనరేట్ చేసిన నందవరం, ఎమ్మిగనూరు, గూడూరు ఏపిడి పురోగతి సాధించాలన్నారు. అదే విధంగా వారానికి సంబంధించి పర్సంటేజ్ జనరేషన్ లో కూడా తక్కువ శాతం నమోదు చేశారని మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో సరైన వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. యావరేజ్ వేజ్ రేట్ కు సంబంధించి అస్పరి, నందవరం, వెల్దుర్తి, కర్నూలు పురోగతి సాధించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు సరైన సమయంలో వేతనాలు అందిజేయలన్నారు. ఎస్ఎంఎంఎస్ యాప్ లో తప్పనిసరిగా ఉపాధి హామీ కూలీల హాజరు నమోదు చేయాలన్నారు. సదరు యాప్ లో తక్కువ శాతం నమోదు చేస్తున్న వెల్దుర్తి, కర్నూలు, దేవనకొండ, హోలగుంద, చిప్పగిరి తక్కువ శాతంలో ఉన్నాయని అందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి కర్నూలులో ఇంకా రెండు మొదులు కాలేదని కలెక్టర్ అడుగగా స్థలానికి సంబంధించిన సమస్య ఉందని తెలుపగా ఆ గ్రామానికి దగ్గరలోనే వాటిని వాటికి అనుసంధానం చేసి సంబంధిత సమస్యను పరిష్కరించాలని డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ రాజ్ కు సంబంధించి పెండింగ్ ఉన్న బిల్లులను స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఏఈలు, ఎంపిడిఓలు ఎంబుక్ రికన్సైల్ చేసి పూర్తి వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలకు సంబంధించి చెల్లింపులు చేసిన వాటికి దశల వారీగా పురోగతి చూపించాలన్నారు. భవన నిర్మాణాలకు సంబంధించి ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం కాకుండా ప్రస్తుత ధరల ప్రకారం చెల్లించాలని కలెక్టర్ కోరగా అందుకు సంబంధించిన అంశంపై పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ కు సంబంధించిన గుత్తేదారులతో త్వరితగతిన పనులు పూర్తి చేయించడంతో పాటు ఒకసారి వారితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా గ్రామాల్లోని నీటి ట్యాంకుల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిఈలు, ఏపిడిలు పాల్గొన్నారు.

## ఎపి ప్రజల తలరాతలను.. మార్చేదే మా మేనిఫెస్టో

**- మాజీ యంయల్ఎ బిసి**



**నంద్యాల, మే 30, ప్రభాతవార్త ప్రతినిది :** మన రాష్ట్రంలోని ప్రజలందరి తలరాతలను మారే ్చందు మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాడు రాబోవు 2024 ఎన్నికల కోసం మేనిఫెస్టో విడుదల చేశారని బనగానపల్లె మాజీ యంయల్ఎ, ఒంగోలు, నెల్లూరు జిల్లా కోఆర్డినేటరు బిసి జనార్ధనరెడ్డి చెప్పారు. మంగళవారముఅళ్లగడ్డ నియోజక వర్గంలోని డబ్బు గోవిందిన్నె పెద్దమ్మ తల్లి అలయంలో అయన పూజలు చేశారు అనంతరము ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ రాబోవు సమరానికి మా నాయకుడు సమర శంఖము ఊది మేనిఫెస్టో ప్రకటించారని చెప్పారు అది కూడా మహానాడు వేదిక అయిన రాజమహేంద్రవరములో దానిని ప్రకటించారని చెప్పారు. మేము ప్రకటించిన దానికి కొందరు వైసిపి నాయకులు అవహేళ చేస్తున్నారని అరోపించారు. అయితే అది ఎపి ప్రజల తలరాతలను మార్చుతుందని వారికి అర్థము కావడము లేదన్నారు. మీరు అమ్మవడి పేరుతో తల్లులను మోసము చేశారని ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తామని వెంటనే మాట మార్చారని అరోపించారు. అది కూడా రూ 15000అని చెప్పారు. చివరకు 13000చేతిలో పెట్టారని అరోపించారు. అది కూడా వివిద సాకులు చూపించి కట్ చేశారని అరోపించారు. మేము ప్రకటించిన తల్లికి వందనము ఇంట్లో ఎంత మంది బిడ్డలు ఉన్న అందరికివర్థింప చేస్తామన్నారు. అలాగే రాష్ట్రంలో సంపదను సృష్టి చెప్పిన మాట ప్రకారము ఏడాదికి 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. అలాగే మీరు 45సంవత్సరాలు మహిళకు పించను అంటు మోసము చేశారని అయితే మా ప్రభుత్వం అదికారములోకి వచ్చిన వెంటనే 18సంవత్సరాలు నిండి 50 సంవత్సరాలు యువతి , మహిళలకు నెలకు రూ 1500ఇస్తామన్నారు. అలాగే గతంలో మేము దీపము పథకము ప్రవేశపెట్టితే దానిని మీరు రద్దు చేశారు. అయితే అదికారములోకి రాగనే దానిని పుర:రుద్దించి ఉచితము ఏడాదికి మూడు సిలెండర్లు ఇస్తామన్నారు. అలాగే మారు రైతులను నిలువునా మోసము చేశారు కేంద్రములో సంబందితము లేకుండా మేము భరోసా ఇస్తామి చెప్పి కేంద్రము ఇచ్చేదానిని కలిపి ఇస్తు రైతన్నలను మోసము చేశారని అరోపించారు. అయితే మేము అదికాములోకి రాగనే అన్నదాత పథకము కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ 20000 అందిస్తామని చెప్పారు. అలాగే బిసిల పేరు చెప్పి వారికి హ్యాండు ఇచ్చారని అరోపించారు. మీరు రద్దు చేసిన వాటిని తిరిగి పున:రుద్దించి బిసిలకు రక్షణగా చట్టము తెచి ్చ వారికిఅన్ని విదాల

2లో

## రాష్ట్ర అభివృద్దే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం..!

**- జగనన్న నాలుగేళ్ల పాలనలో..ప్రతి అడుగు..ప్రజాపక్షమే..: మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, మే 30, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేటికి నాలుగేళ్ల సుపరిపాలన పూర్తి చేసి 5వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్న సంబరాల్లో భాగంగా ఆలూరు పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకులతో కలిసి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల సంక్షేమం..అన్ని ప్రాంతాలను అభివృద్ధి.. చేస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. సిఎం జగన్ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తపరుస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014ఎన్నికల్లో తన మేనిఫెస్టోలో 600వాగ్దానాలు చేస్తే అధికారంలోకి వచ్చి ఏం చేశాడని ఎద్దేవ చేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ 98 శాతం హామీలు అమలు చేశారన్నారు. సుదీర్ఘ అనుభవం, 14సం॥లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు చెప్పుకోదగ్గ పథకం ఒకటైనా అమలు చేశాడా అని ప్రశ్నించారు. చంద్రబాబు 2014లో ఇచ్చిన మేనిఫెస్టో మా దగ్గర ఉందని అధికారంలో ఉన్నప్పుడు చేయని చంద్రబాబుకు అధికారం ఇచ్చే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరన్నారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఇచ్చిన హామీలను ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేస్తానంటున్నాడన్నారు. చంద్రబాబు మహానాడులో అమలు చేస్తానంటున్న తల్లికి వందనం పథకం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అమ్మఒడి పథకం కాదా అన్నారు. అలాగే నిరుద్యోగ బృతి, ఇంటికో ఉద్యోగం అంటూ రాష్ట్ర ప్రజలకు కల్లిబొల్లి కబుర్లు చెబుతున్నాడన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చాడు..ఎంతమందికి నిరుద్యోగ బృతి చెల్లించారని.. మండిపడ్డారు. చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీనైనా సంపూర్ణంగా అమలు చేశాడా..?చంద్రబాబు ఇస్తున్న మేనిఫెస్టో పట్ల ప్రజలు ఆలోచన చేయడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూలు జిల్లా ప్రజల తరుపున రాష్ట్ర రైతులు, కార్మికుల తరుపున హృదయపూర్వక అభినందనలు మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, మండల కన్వినర్ వీరేష్, హొళగుంద బోర్డు అడ్వైజరింగ్ ఛైర్మన్ ఇంగళదహాల్ మల్లికార్జున, బెల్డోన సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున, కోకన్వినర్ హనుమయ్య, ఎంపిపి తనయుడు వీరేష్, వైస్ ఎంపిపి భర్త శ్రీధర్, సచివాలయ కన్వినర్ ఈరన్న, మాజీ సర్పంచ్ ఎల్లప్ప, నాయకులు వెంకటేష్, దీపక్, రాజశేఖర్, వరుణ్ తదితరులున్నారు.

## సిద్దనగట్టులో హత్య..!

**- రస్తా,కలందొడ్డి విషయంలో చెలరేగిన ఘర్షణ..**
**- వారించేందుకు వెళ్లగా దాడికి దిగి హత్యచేశారంటూ ఆరోపణలు చేసిన మృతునిభార్య మంజుల..**





**వెల్దుర్తి, మే30, ప్రభాతవార్త** రస్తా, కల్లందొడ్డి విషయంలో చెలరేగిన గొడవ ఒకరి హత్యకు దారి తీసిన సంఘటన వెల్దుర్తి మండలంలోని సిద్దనగట్టు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాముడు, మంజుల భార్యభర్తలు వారు గొర్రెలను మేపుకుంటూ, వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు. అయితే ఈనెల 29న సోమవారం సాయంత్రం రాముడు మరదలు అయిన లక్ష్మీదేవి, ఆమె భర్త లక్ష్మన్నతో బాలక్రిష్ణ, మహేష్ అనే గ్రామానికి చెందిన యువకులు రస్తా, కల్లందొడ్డి విషయంలో గొడవ పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న రాముడు, గ్రామపెద్దలు, గ్రామస్తులతో కలిసి సమస్యను సర్దుబాటు చేశారు. మరల ఈనెల 30న మంగళవారం ఉదయం లక్ష్మీదేవి బహిర్భూమికి వెళ్తుండగా ఈ రస్తాలో మీకు దారి లేదు అని బాలక్రిష్ణ, మహేష్‌లు ఆమెకు అడ్డుచెప్పారు. ఆమె ఈ విషయాన్ని రాముడు ఇంటికి వెళ్లి చెప్పగా రాముడు, అతని భార్య మంజుల లక్ష్మీదేవి ఇంటికి వెళ్లి అక్కడే ఉన్న ఆ యువకులను వారించి ఎందుకు ఆమెను వెళ్లనీయడం లేదని ప్రశ్నించగా ఇక్కడ మీకేం హక్కు ఉందని రాముడు దగ్గరకు వచ్చి నిన్ను చంపుతామంటూ మీదకు వచ్చి రాళ్లతో తన భర్త రాముడు ముఖంపై దాడి చేసి దొమ్మల మీద ఎక్కి రాయితో, చేతులతో ఒకరు గుద్దగా మరొకరు కాళ్లతో ఎదలపై కొట్టగా తన భర్త గట్టిగా కేకలు వేసి పగిపోగా అక్కడే ఉన్న తను మరికొందరు విడిపించామన్నారు. తీవ్రంగా గాయపడ్డ తన భర్త కుప్పకూలి పడిపోయాడని ఎంత లేపినను తను లేవలేదని దీంతో తన భర్త బి. రాముడు(50) చనిపోయినట్లు గుర్తించామన్నారు. తన భర్తను హత్య చేసిన ఆ యువకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఆమె వెల్దుర్తి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పజెప్పారు. మృతుని భార్య బి. మంజుల ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం.. రూ.3.53 కోట్లు

**మంత్రాలయం, మే 30, ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మే నెలకు గాను రూ.3,53,79,852 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు మంగళవారం విలేకరులకు తెలిపారు. 34 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఇందులో బంగారం 192 గ్రాములు, వెండి 1.187 కెజీలు భక్తులు కానుకల రూపంలో సమర్పించినట్లు వెల్లడించారు. ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.



# కౌన్సిల్‌లో స్వపక్షంలో విపక్షం..!

- వైసీపీ నేత ప్రభుత్వంపై నిరసన
- జగనన్న పట్టాల పంపిణిలో గోల్‌మాల్
- ఒక వాలంటరీ ఇంట్లో నాలుగు పట్టాలు ఎలా వచ్చాయి
- పెళ్లి కానివారికి పట్టా ఎలా ఇచ్చారు
- సాక్షాత్తు మున్సిపల్ చైర్మన్ వార్డులో అధికారికంగా 20 పట్టాలు
- అనధికారికంగా 70 పట్టాలు
- జగనన్న కాలనీలో ఎకరా స్థలం వైయస్ఆర్ పార్టీ కార్యాలయానికి ఎలా ఇస్తారు?





**నంద్యాల విద్య, మే 30, ప్రభాతవార్త:** నంద్యాల మున్సిపల్ సమావేశం కౌన్సిల్ హాల్‌లో రసాబసాగా జరిగింది. సోమవారం చైర్మన్ మాబున్నిసా అధ్యక్షత సమావేశాన్ని కమిషనరు రవిచంద్రారెడ్డి నిర్వహించారు. కౌన్సిలర్లు మధ్య వాడివేడిగా చర్చ జరిగింది. 25వ వార్డు కౌన్సిలర్ కృష్ణమోహన్ స్వపక్షంలో విపక్షంలా మాట్లాడారు. కౌన్సిల్ ఏర్పడి ఈనాటికి 23 నెలలు గడుస్తున్నా ఒక్కరోడ్లు తప్పా అభివృద్ధి లేదన్నారు. రెండు సంవత్సరాలకాలం పూర్తి అయిందని మా వార్డుకు రూ.3 కోట్ల పనులకు టెండర్లు పిలిచారు. ఏ ఒక్కటి ముందుకు సాగలేదన్నారు. నెల నెల వచ్చి సంతకం చేసి గౌరవవేతనం రూ.3500ల కోసం వస్తున్నట్లు ఉందని అరోపించారు. నంద్యాల పట్టణంలో 3006 మందికి పట్టాలు ఇవ్వడంలో గోల్‌మాల్ వ్యవహారం జరిగిందని అరోపించారు. మా వార్డులో పనిచేస్తున్న ఒక వాలంటరీ ఇంట్లో నాలుగు పట్టాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. పెళ్లి కానీవారికి పట్టాలు ఎలా ఇచ్చారన్నారు. వార్డుకు, ఊరికి సంబంధం లేకుండా రావడంలో వాలంటీర్ల ఘనత ఏపాటితో అర్థమవుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా వార్డులో అధికారంగా 20 పట్టాలు వచ్చాయని అనధికారికంగా 70 పట్టాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. సచివాలయల్లో మా పాత్ర ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టాలు పొందినవారు నంద్యాల ప్రాంతం వారు కాకుండా వేరో ప్రాంతవాసులకు వచ్చిన విషయాన్ని సభ దృష్టికి తెచా ్చరు. మూలసాగరం సర్వేనం.504/2లో ఒక ఎకరా స్థలాన్ని వైసీపీ పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం లీజు పద్ధతిన కౌన్సిల్ ఆమోదం కోసం అజెండాలో పెట్టిన అంశాన్ని టిడిపి కౌన్సిలర్ మాబువలి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈవిషయంపై కొద్దిసేపు మాటల యుద్ధం జరిగింది. ఒకానొక సమయంలో వైస్ చైర్మన్ పాంషావలి, మీరు ఏం పీకుతారు. మీరేం పీకలేరనడంతో సభ వాడివేడిగా ఒకరిపై ఒకరు విమర్శనాత్మకాలు చేసుకోవడంతో కౌన్సిల్‌లో అలా మాట్లాడుతున్నా చైర్మన్ వారించకపోవడం విశేషం. బాలాజీ కాంప్లెక్స్ కౌన్సిలర్ ఖండేశ్యాంసుందర్‌లాల్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల శేపూరి శేషయ్య 24.62 ఎకరాలు పొలాన్ని దానం చేశారని వందల కోట్ల విలువైన ఈ స్థలాన్ని ఆర్యవైశ్యులు దానం చేయడం విశేషం అన్నారు. ఆయన ఇచ్చిన స్థలంలోనే ప్రభుత్వ ఐటిఐ కళాశాల నిర్మిస్తున్నందు ఆ కళాశాలకు శేపూరి శేషయ్య పేరు పెట్టాలని కోరారు. మున్సిపల్ వాటర్ వర్క్సులో పలు గోల్‌మాల్ వ్యవహారాలు జరుగుతున్నాయని అరోపించారు. బాలాజీ కళ్యాణమండపం దగ్గర కశెట్టి కృష్ణమూర్తి ఇళ్లు విక్రయిస్తే మ్యూటేషన్ విషయంలో కొళాయి పన్ను ఉందని చెప్పడం విశేషం. నేటికి ఆ ఇంటికి కొళాయి కనెక్షన్ లేదన్నారు. అదే ఇంటినంబరు మీద కొళాయి కనెక్షన్ మరోక్కరికి ఇవ్వడం అధికారుల తప్పిదమే అన్నారు. 1వ వవార్డు కౌన్సిలర్ పిచ్చిక నాగార్జున మాట్లాడుతూ మా వార్డు అభివృద్ధి చేస్తారా లేదా అని ప్రశ్నించారు. అన్ని వార్డులు సమానం అంటారు. డంపింగ్‌యార్డు సమస్య నేటికి తీరలేదన్నారు. సమావేశంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముంగారు..హుషారు!

(మొదటి పేజీ తరువాయి ) :

**ముందస్తు వర్షాలపైనే ఆశలు:** ఈ సారి మే నెలలో అరకొరగా వర్షాలు పడటంతో రైతన్నలు ముందస్తుగానే సాగుకు సన్నద్ధమయ్యారు.. రాష్ట్ర ప్రభుత్వం కూడా 2.90 లక్షల క్వింటాళ్ల విత్తన వేరుశనగను 40 శాతం రాయితీతో ఇప్పటికే పంపిణీకి సిద్దం చేసింది.. అలాగే 50వేల మెట్రిక్ టన్నుల మేర వివిధ రకాల ఎరువులను అందుబాటులో ఉంచింది.. రైతు భరోసా కేంద్రాలు వేదికగానే విత్తనాలు, ఎరువుల పంపిణికి ఏర్పాట్లు చేయడంతో రైతులకు ఉపశమనం లభిస్తోంది.. ఇక పెట్టుబడులకు ఇబ్బంది పడకుండా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం జూన్ 1వ తేదిన వైయస్సార్ భరోసా పథకం కింద కర్నూలు జిల్లా పత్తికొండ వేదికగా రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేయనున్నారు.. అలాగే గత ఖరీఫ్‌కు సంబంధించిన ఉచిత పంటల బీమా మొత్తం రూ.266.42 కోట్లు మేర ఖాతాల్లోకి వేయడంతో రైతులు సంతోషంగా సేద్యానికి దిగారు..అలాగే రూ.7,900 కోట్లు లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా పంట రుణాల రెన్యూవల్స్, కొత్త రుణాల పంపిణీ కొనసాగుతుండటంతో ఖరీఫ్ ఆశాజనకంగా మొదలవుతుందని రైతులు ఆశ పడుతున్నారు...

**తొలకరి కోసం ఎదురు చూపులు:** ఈ సారి సాధారణ వర్షపాతం నమోదు కావచ్చని భారత వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించడం, దానికి తోడు మే నెలలో అకాల వర్షాలు పడటంతో తొలకరి కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.. జిల్లాకు కీలకమైన నైరుతి రుతుపవనాలు జూన్ నెల మొదటి వారం కాకుండా మూడో వారంలో జిల్లాలో ప్రవేశించే అవకాశం ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.. నైరుతి విస్తరిస్తే విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతున్నారు.. ఇక వేరుశనగ, కంది, ఆముదం, పత్తి తదితర అన్ని రకాల పంటలు విత్తుకునేందుకు జూన్ నెల 15 నుంచి జూలై ఆఖరు వరకు మంచి సమయమని వ్యవసాయా శాఖ అధికారులు, కేవికే ప్రధాన శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు..

**గతేడాది మురిపించిన వరుణుడు:** 2022-2023 వర్షపాత సంవత్సరం చూస్తే 560 మి.మీ సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 60 శాతం ఎక్కువగా వర్షపాతం నమోదు కావడం విశేషం.. దీంతో గతేడాది 6.50 లక్షల హెక్టార్లులో పంటలు సాగులోకి వచ్చాయి.. అందులో ప్రధాన పంట వేరుశనగ సుమారు 4.50 లక్షల హెక్టారులలో పండింది.. మంచి వర్షాలు నమోదు కావడంతో అతివృష్టికి కొంత వరకు పంటలు దెబ్బతిన్నా.. సగానికి పైగా పంట చేతికి వచ్చింది.. దీంతో రైతన్న తాను ఆశించిన సాగుపై ఆశలు వదులు కుని మరోసారి వ్యవసాయ జూదానికి సిద్ధం అవుతున్నాడు.. మరి ఈ సారైనా వ్యవసాయ జూదంలో రైతన్న గెలవాలని మనమందరం కోరుకుందాం..

## ఎపి ప్రజల తలరాతలను.. మార్చేదే మా మేనిఫెస్టో

(మొదటి పేజీ తరువాయి ) :

అండగా నిలుస్తామని చెప్పారు.అలాగే ఇంటింటి మంచి నీటి పథకము కింద ప్రతి ఇంటికి కూళాయి కనెక్షన్ ఇస్తామని చెప్పారు. అలాగే ఆర్టిసిలో మహిళలకు ఉచిత సౌకర్యము కల్పిస్తా_మని చెప్పారు. అలాగే మీరు ఎత్తిల వేసిన నిరుద్యోగ బృతిని తిరిగి ప్రారంబించి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులందరిక నెలకు రూ 3000అందిస్తామనిగ చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రజల తలరాతలను మా నాయకుడు చంద్రబాబునాయుడు మార్చ బోతున్నాడని చెప్పారు.అలాగే మీరు చెప్పి సిపియస్ రద్దు ,ప్రత్యేక హోదా, మద్యనిషేదము, 30లక్షల ఇళ్ల నిర్మాణము, వృద్యాప్య పించను రూ 3000, 45 ఏల్లుదాటితే పించను, మెగా డియస్సి, ప్రతిఏడాది జ్యాబ్ క్యాలెండరు, జబ్బు చేసిన వ్యక్తి ఇంట్లో రేస్టు తీసుకుంటే అర్థిక సహాయం, సన్న బియ్యముపంపిణీ, ప్రతి మండలంలోఇ వృద్యాఆశ్రమాలు, ప్రతి నియోక వర్గంలోఇ కోల్డుస్టోరేజి,నగిరి టెక్స్‌టైల్స్ పార్కు, రూ 3వేలకోట్ల దరస్థిరీకరణ,గిట్టుబాటుదర, పోలవము పూర్తి, గుండ్రేవుల పూర్తి,రాజోలు ప్రాజెక్టుకుందూ నదిపై లిప్టుఏర్పాటు పెట్రోలు డీజల్ చార్జిలుతగ్గింపు,ఇలా ఎన్నో హామీలు చెశారు అవి అన్ని ఎక్కడకు పోయాయి కాకులు ఎత్తువెల్లాయి అంటు ప్రశ్నించారు. మేము చేసేవాటిని చెప్పాము 2024లో అదికారములోకి రాగనే చేసి చూపిస్తామన్నారు.

## 31 నుంచి కౌతాళం ఖాదర్‌లింగస్వామి 319వ ఉరుసు ఉత్సవాలు

**- కొలిచేవారికి ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీజగద్గురు ఖాదర్‌లింగస్వామి**

**- 31 నుంచి జూన్ 4వ తేదీ వరకు 319 ఉరుసు ఉత్సవాలు ప్రారంభం**

**- అల్‌హాజ్ హజరత్ ఖ్వాజా సయ్యద్‌షా జైనుల్ అబిదిన్ దర్గా పీఠాధిపతి**

**కౌతాళం, మే30, ప్రభాతవార్త ;** భక్తుల ఇలవేల్పు.... కోరిన కోర్కెలు తీర్చే స్వామివారిగా పేరుగాంచిన కౌతాళం ఖాదర్‌లింగస్వామి 319వ ఉరుసు ఉత్సవాలు ఈనెల 31వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. మంత్రాలయం తాలూకా మండలకేంద్రమైన కౌతాళంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీ జగద్గురు ఖాదర్‌లింగస్వామి కులమతాలకు అతీతంగా కొలిచేస్వామి. ఇక్కడ నివసించే ప్రజలు ప్రతిఒక్కరు కులమతాలకు అతీతంగా స్వామివారిని సేవించి దర్శించి సేవిస్తారు. ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 4వ తేదీ వరకు ఉరుసు ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. జూన్ 1న గంధం, 2న ఉర్సే షరీఫ్, 3న సాఫరా, 4న జియారత్ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈయన ఈశ్వర్ అల్లా ఒక్కటే అని చాటడంతో పాటు స్వయంగా ఆచరించారు. లింగాయత్ల ఆరాధ్యదైవం శివలింగం ధరించి ఆదర్శంగా నిలిచారు. స్వామివారు స్వర్గస్తులై దాదాపు 300 యేళ్లు దాటడంతో పరిసర ప్రాంతాల్లో ఆయనకు ఆదర్శంగా తీసుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కౌతాళంలో కాళింగస్వామిని స్మరిస్తూ ప్రతియేటా ఈయన ఉరుసుని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. స్వామివారి 319 ఉరుసు వేడుకల్లో ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొంటారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు వేలాది సంఖ్యలో ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ ప్రాంతాల వారీగా పాల్గొంటారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులు వేలాది సంఖ్యలో ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ ప్రాంతాల వారీగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

## న్యాయం చేసి పత్తికొండలో అడుగు పెట్టాలి

**పత్తికొండ,మే 30,ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనులకు న్యాయం చేసి పత్తికొండలో అడుగు పెట్టాలని బిజెపి ఎస్‌టి మోర్చ జాతీయ ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం బిజెపి నాయకులు మల్లికార్జున స్వగృహం నందు నియోజకవర్గ ఇంచార్జ ఈడిగ రంగాగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భాదితుడు భామ్ల నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. గిరిజనులపై పోలీసుల దాడులు,అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. తుగ్గలి మండలం మిద్దె తాండ గ్రామానికి చెందిన బామ్ల నాయక్‌ను అనంతపురం జిల్లా గుత్తి ఎక్సైజ్ సిఐ వరలక్ష్మి అక్రమంగా పిడియాక్ట్ కేసు నమోదు చేసి సెంట్రల్ జైలుకు పంపడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎక్కడ గిరిజనులపై పిడియాక్ట్ కేసు నమోదు చేయలేదన్నారు. గిరిజన కుటుంబానికి న్యాయం చేసి పత్తికొండలో సిఎం అడుగు పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే పత్తికొండ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై కూడా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్‌కౌన్సిల్ సభ్యులు దండి మల్లికార్జున,సీనియర్ నాయకులు పూన మల్లికార్జున,ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కోసూరు బ్రహ్మయ్య,కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బారికి గోరంట్ల,మండల ఉపాధ్యక్షులు పులికొండ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌ను వెంటనే పూర్తి చేయాలి

**- సిపిఎం నాయకుడు నారాయణస్వామి**

**ఆలూరు,మే 30,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన వేదావతి రిజర్వాయర్‌ను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం సీనియర్ నాయకుడు కెపి నారాయణస్వామి,మండల కార్యదర్శి షాకీర్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని జ్యోతిబసు భవనం నందు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలం కావాలంటే వేదావతి,నగరడోన ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే స్పిన్నింగ్ మిల్లును,ఆస్పరిలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలకు అదిచేస్తాం..ఇది చేస్తాం..అంటూ కల్లిబొల్లి మాటలు చెప్పడం తప్ప ఆచరణలో ఇప్పటివరకు ఏమైనా చేశారా అని వారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణ,గోవర్థన్ తదితరులున్నారు.

## సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**కర్నూలు మున్సిపల్, మే 30, ప్రభాతవార్త:** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేసు_ రైతు భరోసా డబ్బులు ఎకరాకు రూ.15 వేల నుండి రూ.75 వేల వరకు ఇవ్వాలని కోరుతూ జూన్ 5వ తేది నుంచి ధర్నాలు నిర్వహించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం పిలుపునిచా_రు. మంగళవారం సిఆర్ భవన్‌లో విలేఖరుల సమావేశంలో జగన్నాథం మాట్లాడుతూ రైతులు వ్యవసాయం చేయడానికి తటపటాయిసు_న్నారు. విత్తనాలు ధరలు, రసాయనిక ఎరువుల ధరలు పెరిగిపోతున్నాయని, ఎరువులు పురుగు మందులు ట్రాక్టర్ బాడిగలు, డీజిల్, పెట్రోల్ ధరలు కూలీ రేట్లు ఈవిధంగా అన్ని రేట్లు పెరిగిపోతున్నాయి. పంట దిగుబడి మాత్రం పెరగడం లేదు, గిట్టుబాటు ధరలు లేవని వ్యవసాయం పెనుభారంగా మారిందని పేర్కొన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు వ్యవసాయాన్ని పండుగ చేసుకోండి అని చెప్పిన వారి మాటలు గాలిలో కలిసిపోయాయన్నారు. మాట్లాడిన మాటలకు కట్టుబడి పాలించే పాలకులు లేకుండా పోయారని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని జాతీయ ఉపాధి హామి పథకంలో అనుసంధానం చేసి రైతులకు కూలీ ఖర్చులు తగ్గించాలని నకిలీ విత్తనాల వల్ల నాణ్యత లేని విత్తనాల వల్ల గత సంవత_్సరం రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నకిలీ పురుగుమందులు నివారించాలని పలు రకాల డిమాండ్ల పరిష్కారానికి జూన్ 5 నుంచి జరుగు ధర్నాలు జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు మహేష్, దంబోళం శ్రీనివాసరావు, డి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు తయారుచేస్తున్న యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు మున్సిపల్, మే 30, ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలంలో కల్తీకల్లు తయారు చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు కె జగన్నాథం వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణలు కర్నూలు జిల్లా ఎక్సైజ్‌శాఖ జిల్లా ఎస్పీ నాగేశ్వర్‌రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దుర్తి మండలంలో కల్తీకల్లు తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ దుకాణాల అనుమతులను రద్దుచేయాలని మహిళలు కూలికి వెళ్లి డబ్బులు సంపాదిస్తే భర్తలు భార్యలను చిత్రహింసలకు గురిచేస్తున్నారని కల్తీకల్లు తయారుచేసి అమ్ముతూ ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా కల్తీ కల్లు తయారుచేస్తున్నారు. కల్తీకల్లుపై స్పష్టమైన నివేదిక జిల్లా అధికారులకు విన్నవించిన శ్రద్ద వహించకపోతే మహిళలతో కలుపుకొని ఎక్సైజ్‌శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు జి మాధవ్ కృష్ణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సభను విజయవంతం చేయండి

**తుగ్గలి,మే 30,ప్రభాతవార్త :** రేపు పత్తికొండలో సెయింట్ జోసెఫ్ స్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని రాంకొండ సర్పంచ్ సలహాదారుడు పాటిల్ సుధాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం రాంకొండ సచివాలయంలో గ్రామస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పత్తికొండ పట్టణానికి రైతుభరోసా పథకాన్ని బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు వస్తున్నారన్నారు. దీంతో రైతులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి పంచాయతీకి కేటాయించిన ఆర్టీసి బస్సుల్లో సిఎం సభ ప్రాంగణానికి చేరుకుని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు ప్రభాకర్,రవికుమార్,శివుడు,నాయక్, రాజేశ్వరి, మౌనిక, సంధ్య,జయంతి,వెలుగు సిబ్బంది విష్ణువర్ధన్‌రెడ్డి,హరికృష్ణ, గ్రామ వాలంటరీలు క్రాంతి,దస్తగిరి, పవన్,రాజశేఖర్,సతీష్,గణేష్,రామకృష్ణ, క్రాంతి,వైసిపి నాయకులు సి హనుమంతురెడ్డి,కార్యకర్తలు కె చాణిక్య, నాగరాజు,సుధాకర్,చంద్రప్ప,మహమ్మద్‌భాషా,హరికృష్ణ,బాలచంద్ర,సుంకన్న,సూరన్న తదితరులున్నారు.

## శనగల బసవన్న స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే30,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు న్విహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలిసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## సిఎం జగన్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**దేవనకొండ,మే 30,ప్రభాతవార్త :** జూన్ 1వ తేదీన పత్తికొండలో రైతుభరోసా కార్యక్రమాన్ని ప్రారంభించడానికి విచ్చేయుచున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని వైసిపి రాష్ట్ర నాయకులు తెర్నేకల్ సురేందర్‌రెడ్డి మంగళవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వం ఏర్పడి సిఎంగా ప్రమాణస్వీకారం చేసి నాలుగేళ్లు దాటిన తరువాత మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమం పత్తికొండలో జరుగుతున్నందున వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## క్రిష్ణగిరిలో యువకుడి ఆత్మహత్య

**క్రిష్ణగిరి,మే30,ప్రభాతవార్త :** మ ండలంలోని కోయిలకొండ గ్రామంలో పెళ్లి ఇష్టం లేక బోయ ఆకుల సూర్య గంగాధర్ (23) అనే యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని తండ్రి బోయ ఆకుల నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన కుమారుడికి పెళ్లి సంబంధం చూశామని అయితే ఆ పెళ్లి ఇష్టం లేక మంగళవారం తన కుమారుడు తమ పొలానికి కొద్ది దూరంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని మరణించాడు.

## ఉపాధిహామీ పనుల్లో దళితుల పట్ల వివక్షత

**నంద్యాల విద్య, మే 30, ప్రభాతవార్త:** పాణ్యం మండలంలోని నెరవాడ గ్రామంలో చేపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల్లో దళితుల పట్ల వివక్షత చూపుతున్నారని మాల మహానాడు నాయకులు దేవదత్తు ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికి ఇప్పటికి దళితుల పట్ల గ్రామాలలో వివక్షత కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్నామంటూ పత్రికల్లో, టీవీల్లో ఊకదంపుడు ప్రకటనలు, ఉపన్యాసాలు ఇస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ఆచరణ మాత్రం చేతల్లో లేవన్నారు.నెరవాడ గ్రామంలో ఉపాధిహామీ పనుల్లో అధికారులు ఎస్సీలకు కష్టమైన పనులు చూపుతూ అగ్రవ ర్ణాలవారికి సులభతరమైన పనులు చూపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎస్సీలకు ఎస్సారీ బ్సీ కాల్వల్లో పూడిక, చెత్తాచెదారం తొలగింపు పనులు చెబుతున్నారని అగ్రవర్ణాలకు మాత్రం నీరు లేని కాల్వల్లో పనులు అధికారులు చూపుతున్నారన్నారు. పనుల్లో వివక్ష చూపడం బాధాకరమని అనేక గ్రామాల్లోను ఇదేతంతు కొనసాగుతుందని తక్షణమే జిల్లా కలెక్టర్ నెరవాడ గ్రామాన్ని సందర్శించి వివక్ష చూపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను తొలగించి దళితులకు న్యాయం చేయాలని దేవదత్తు డిమాండ్ చేశారు.

## వైసీపీ నాయకుల్లో వణుకుపుట్టింది

**కర్నూలు న్యూసిటి, మే 30, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు విజయవంతం కావడంతో వైసీపీ నాయకులకు మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు టిడిపి అధినేతపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. మంగళవారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రజలకు, మహిళలకు భద్రత కరువయిందని అభద్రతాభావంతోఉన్న ప్రజలకు ధైర్యాన్నిచ్చేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జిల్లాల్లో పర్యటించడం, నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తు ప్రజలకు భరోసా కల్పిస్తున్నారన్నారు. నందమూరి తారక రామారావు గారి శతజయంతి వేడుకల సందర్భంగా రాష్ట్రంలో నలుమూలల నుంచి ప్రజలు లక్షలాది తరలివచ్చి సభను విజయవంతం చేశారన్నారు. ఇది చూసిన వైసీపీ నాయకుల్లో వణుకు పుట్టిందన్నారు. శాసన స్పీకర్ తమ్మినేని సీతారాం పార్టీలకతీతంగా వ్యవహారించాల్సి ఉండగా కేవలం తానోక వైసీపీ పార్టీవాడినేనని రుజువు చేసుకుంటున్నారన్నారు. అవినీతిలో కూరుకుపోయిన వైయస్ఆర్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఇప్పటికైనా అవాకులు చవాకులు పేల్చుతున్న కొడాలి నాని, తమ్మినేని నోటిని అదుపులో పెట్టుకోవాలని లేనిచో తగిన ప్రతిఫలం అనుభవిస్తారని హెచ్చరించారు.

## నిజాలు నిర్భయంగా ప్రజల సమస్యలపై రాసే దమ్మున్న పత్రిక "వార్త"

**నంద్యాల రూరల్, మే 30, ప్రభాతవార్త:** నిజాలను నిర్భయంగా రాస్తు ప్రజల సమస్యలపై దూసుకుపోతున్న దమ్మున్న ఏకైక పత్రిక వార్త అని భవనాశి జ్యువెలర్స్ యజమాని భవనాశి నాగమహేష్, ఎన్ఐటిసి, ఎన్‌సిసి హాస్పటల్స్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈసందర ్భంగా పట్టణంలోని భవనాశి జ్యువెలర్స్ షాపు నందు భవనాని జ్యువెలర్స్ షాపు యజమాని భవనాశి నాగ మహేష్ చేతుల మీదుగా, ఎన్ఐటిసి, ఎస్‌సిసి హాస్పటల్ నందు మేనేజర్ ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, హెచ్ఓడి డా.శ్రీధర్‌రెడ్డి, డా.వివేకానందరెడ్డి, ఎండి జనరల్ ఫిజిషియన్ వారి చేతుల మీదుగా వార్త 27వ వార్షికోత ్సవ పుస్తకాన్ని అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వార్త పత్రిక అనతికాలంలోనే పాఠకుల ప్రశంసలు పొందుతు పార్టీలకతీతంగా నిజాలను నిర్భయంగా రాసే దమ్మున్న ఏకైక పత్రికగా సమాజంలో పేరుపొందిందని తెలిపారు. ఇలాంటి పత్రికలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. ప్రజల సమస్యలపై వార్తలు రాసి వాటిని పరిష్కరించే దిశగా నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు వార్త పత్రిక తీసుకెళ్తుందన్నారు. సమాజంలో జరుగుతున్న మంచిని చేడును సమానంగా క్రోడికరించి రాసే దమ్మున్న పత్రికగా పాఠకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న జాతీయ తెలుగు దిన పత్రిక వార్త అన్నారు. ఈకార్యక్రమంలో భవనాశి జ్యువెలర్స్ కస్టమర్స్ సోలేపల్లె భరత్‌తో పాటు ఎన్ఐటిసి, ఎన్‌సిపి మార్కెంటింగ్ ఎగ్జిక్యూటివ్స్ సుధీర్, నాగేంద్ర, వార్త రిపోర్టర్ సయ్యద్ ఇక్బాల్ వుశేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నంద్యాల టెక్కె, మే 30, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం గాంధీచౌక్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కేఎండీ.గౌస్, కోశాధికారి వెంకటలింగలు పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీఐటీయూ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 53 సంవత్సరాలుగా సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు చేశామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయకుండా అడ్డుకోవడంలో సీఐటీయూగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర వేతనం అమలుకు, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ సంక్షేమం కోసం పాటుపడకుంటే రాబోయే కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సుబ్బారావు, జైలాన్, గోపాల్, సుబ్బరాయుడు, ఎల్లయ్య, రాజు, బలరాం, మధు, ఏసన్న, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌రిష్ట్రార్ కార్యాలయంలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్‌లు

**ఆళ్లగడ్డ, మే 30, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ సబ్ రిజి ష్ట్రర్ కార్యాలయంలో సర్వర్ పనిచేయకపోవడంతో వినియోగదారులు అవస్థలు పడ్డారు. రెండు రోజులుగా రిజి ష్ట్రర్ కార్యాలయం చుట్టు తిరుగుతున్న ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జూన్ 1వ తేది నుంచి భూములు, స్థలాలు మార్కెట్ విలువల పెంపునకు ప్రభుత్వం రంగం సిద్దం చేసిన నేపథ్యంలో రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ప్రజలు రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయం చుట్టు తిరుగుతున్నారు. జూన్ 1 నుంచి రిజిస్ట్రేషన్ చలాన మొత్తం ఇప్పటితో పోలిస్తే 70 నుంచి 80 శాతం పెరగనున_్నట్లు తెలిసింది. ఈరోజు రిజిష్టర్ చేసుకుంటే అయ్యే వ్యయం రూ.10 వేలు ఉంటే జూన్ తరువాత రూ.16 వేల నుంచి రూ.18 వేలు అవుతుందని అంచనా. దీంతో చాల మంది భూముల, స్థలాల కొనుగోలు దారులు గత రెండు రోజులుగా రిజిస్ట్రేషన్లకోసం బారులుతీరారు. ఈవిషయంపై సబ్‌రిజిష్టర్ అబ్దుల్ సత్తార్‌ను ప్రశ్నించగా రెండు రోజుల నుంచి అన్‌లైన్ సేవలు రాష్ట్రవ్యాప్తంగా పనిచేయడం లేదన్నారు. అన్‌లైన్

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేద్దాం

**మద్దికెర,మే 30,ప్రభాతవార్త**

పత్తికొండలో సెయింట్ జోసెఫ్ స్కూల్ గ్రౌండ్‌లో జూన్ 1వ తేదీన జరగబోయే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేద్దామని ఎంపిపి అనిత యాదవ్,మాజీ ఎంపిటిసి డి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా పత్తికొండలో ఈ కార్యక్రమంలో చేపట్టడం ఎంతో సంతోషకరమన్నారు. మండలంలో ఉన్న నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ప్రతిఒక్కరు సిఎం సభలో పాల్గొని విజయవంతం చేద్దామన్నారు.

## ప్రతిపౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**తుగ్గలి,మే 30,ప్రభాతవార్త**

ప్రతిపౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎస్‌సి కాలనీలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి కాలనీ వాసులకు తహశీల్దార్ రవి,ఎస్ఐ మల్లికార్జునలు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకుని అసమానతలను రూపుమాపాలని సూచించారు. సమాజంలో మహోన్నత స్థానాలను అధిరోహించాలన్న ఒకరిపై ఆధారపడకుండ తమ కాళ్లపై తాము నిలదొక్కుకోవాలని సమాజంలో నిత్యం ఎదురయ్యే కష్టాలను ఎదుర్కోవాలంటే అది ఒక్క చదువుతోనే సాధ్యమవుతుందన్నారు. కావున తల్లిదండ్రులు ప్రతిఒక్కరు తమ పిల్లలను మంచి చదువులు చదివించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. అలాగే కాలనీవాసులు తమకు తాగునీటి సమస్య అధికంగా ఉందని కాలనీలో పందుల బెడద ఉందన్నారు. అలాగే తమ కాలనీకి రాకపోకలకు రైల్వే ట్రాక్ ఆనుకుని ఉన్న రోడ్డుకు సిసి రోడ్డు వేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారమార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, విఆర్ఓలు రహమాన్,నాగేంద్ర,గోవిందప్ప,కాశీ రంగస్వామి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీకి తరలివెళ్లిన వైకాపా నేతలు

**తుగ్గలి,మే 30,ప్రభాతవార్త :** వైసిపి నాలుగేళ్ల పాలనకు మద్దతుగా పత్తికొండలో ఎమ్మెల్యే శ్రీదేవమ్మ తలపెట్టిన బైక్ ర్యాలీకి మండలంలోని జొన్నగిరి నుండి గుంతా రఘు,సోమ శేఖర్‌రెడ్డిలతో పాటు మరింతమంది,ఎర్రగుడి వైసిపి మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సీనియర్ నాయకులు రామచంద్రరెడ్డి,శభాష్‌పురం నుండి సచివాలయ మండల కన్వినర్ శభాష్‌పురం హనుమంతు,సర్పంచ్ గౌరవ సలహాదారుడు రవి,బొందిమడుగుల నుండి ఈశ్వర్‌రెడ్డి,జక్లతాండ నుండి జడ్‌పిటిసి పులికొండ నాయక్,పెండేకల్ బిసిరెడ్డి,అట్ల గోపాల్‌రెడ్డితో పాటు మరింత మంది తుగ్గలి,తుగ్గలి మోహన్‌రెడ్డి,యువ నాయకుడు శేఖర్‌రెడ్డితో పాటు గ్రామాల్లోని వైసిపి నాయకులు పత్తికొండకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఎన్ని అడ్డంకులు వచ్చినా సంక్షేమ పథకాలను ఆపకుండ ముందుకు సాగిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**నందికొట్కూరు,మే 30,ప్రభాతవార్త:** ఈ నెల 28న రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన తొలి మ్యాన్‌ఫెస్టోపై టిడిపి నాయకుల హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం అల్లూరు గ్రామంలో సర్పంచ్ చిన్న నాగలక్ష్మయ్య, ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు రాష్ట్రంలో మహిళల కష్టాల తీర్చేందుకు పలు పథకాలతో పాటు ఏడాదికి మూడు సిలెండర్లు అధికారం చేపట్టగానే అమలు చేస్తామనని హామీ ఇవ్వడంతో మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. 2024లో ఎన్నికల్లో సైకో సి.యం.ను సాగనంపుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటరీలకు వందనం కార్యక్రమం

**హొళగుంద,మే 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో గ్రామ వాలంటరీలకు సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత ఎస్‌కె గిరి మాట్లాడుతూ గ్రామ వాలంటరీ వ్యవస్థకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందన్నారు. గ్రామ వాలంటరీలకు వందనం కార్యక్రమంలో భాగంగా వాలంటరీలను శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. ప్రజలకు,ప్రభుత్వానికి గ్రామ వాలంటరీలు వారధిగా ఉన్నారన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. నవరత్నాల్లో భాగంగా అన్ని సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి గడప వద్దకు వెళ్లి ఇచ్చే జగనన్న సైనికుడు వాలంటరీలు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఉషా నాయక్,శివ,రాజు,నాయక్,రాజేశ్వరి,ధనలక్ష్మి,ఎంఎల్‌హెచ్‌పి నీరజ్,వాలంటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

**మద్దికెర,మే 30,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని బస్టాండ్ నందు మంగళవారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సిఐటియు మండల అధ్యక్షులు బురుజుల రాముడు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లో సిఐటియు ఆవిర్భవించిందని నేటికి 53సం॥లు పూర్త అవుతున్న సందర్భంగా జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు. దేశంలో ఉన్న కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ దేశంలో అత్యున్నత స్థానంలో నిలిచినటువంటి సిఐటియు అహర్నిషలు కార్మికుల కోసం కృషి చేస్తూ అండగా ఉందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో కార్మిక శాఖ ఏర్పాటై ఉన్నప్పటికీ కార్మికులకు న్యాయం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు గుర్తించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు తిమ్మప్ప,రమేష్,వెంకటేష్,నరసింహులు, స్వచ్ఛభారత్, పారిశుద్ద్య సిబ్బంది గంగమ్మ,రామాంజినమ్మ,రెహలమ్మ తదితరులున్నారు.

## జలజీవన్ మిషన్ కింద తాగునీటి బోరు

**హొళగుంద,మే 30,ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నహ్యాట గ్రామంలో మంగళవారం సర్పంచ్ డిఎస్ హేసానుల్లా,ఉప సర్పంచ్,వార్డుమెంబర్ల సహకారంతో జాలి చెరువులో జలజీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీటి బోరు వేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ హేసానుల్లా మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం ద్వారా వేసిన మంచినీటి బోరుకు గ్రామ పంచయతీ నిధులతో బోరు పరికరాలు బిగించి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అలాగే న్యూ బిసి కాలనీ,బిసి కాలనీ ప్రజలు మంచినీటి కోసం పడే కష్టాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి న్యూ బిసి కాలనీ వరకు మంచినీటి కొత్త పైప్‌లైన్ పనులు చురుగ్గా చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం తాగునీటి పైప్‌లైన్ వేసి ప్రజలకు తాగునీరు అందించామన్నారు. అలాగే కొత్త మంచినీటి బోరు బిగించి ప్రజలకు సాగునీటి సరఫరా చేశామన్నారు. తాగునీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఎన్నో ఏళ్ల నుండి మంచినీటి కోసం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను తీర్చినందుకు సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డుమెంబర్లు,ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ డిఎస్ భాషాలను ప్రజలు అభినందించారు.ఉపసర్పంచ్ భర్త రమేష్, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు డిఎస్ నూర్,ఈబాదాతుల్లా,గిడ్డయ్య,ఇబ్రహీం,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**హాలహర్వి,మే 30,ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఆంటోని మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిపి నెట్టింకటమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తాగునీరు,విద్య,వైద్య తదితర సమస్యలపై సమీక్షించడం జరుగుతుందన్నారు. కావున ఈ సమావేశానికి ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు.

## టిడిపి మేనిఫెస్టోతో వైసిపి శ్రేణుల్లో వణుకు

**దేవనకొండ,మే 30,ప్రభాతవార్త**

మహానాడులో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో వైసిపి శ్రేణుల్లో వణుకు పుట్టిందని టిడిపి మండల కన్వినర్ విజయ్‌భాస్కర్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టినటువంటి మేనిఫెస్టో విడుదల సందర్భంగా మహిళలు చంద్రబాబు చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆడబిడ్డ నిధి కింద కుటుంబం లో ఉన్నటువంటి 18సం॥ల నుంచి 59సం॥లు ఉన్న మహిళలకు ఒక్కొక్కరికి రూ.1500లు,తల్లికి వందనం కింద కుటుంబంలో చదివే పిల్లలకు ఒక్కొక్కరికి రూ.15వేలు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి గృహిణికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఈ పథకాలను ప్రవేశపెట్టినందుకు మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అన్నదాత కింద ప్రతి రైతుకి రూ.20వేలు,నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ బృతి,యువతకు 20లక్షల ఉద్యోగాలు గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీటి కొళాయి ఏర్పాటు వంటి పథకాలతో మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు. బడుగు,బలహీన వర్గాల కోసం,యువత కోసం,ఎస్‌సి,ఎస్‌టి, మైనార్టీల కోసం ఈ మేనిఫెస్టో రూపకల్పన చేశారని వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఉచ్చీరప్ప,బడిగింజల రంగన్న,ఎంపిటిసి తిమ్మప్ప,రామారావు నాయుడు,మల్లికార్జునగౌడ్, రాజశేఖర్‌గౌడ్, మల్లయ్య,మలకన్న,ఆకుల వీరేష్, రాజాసాహెబ్, బండ్లయ్య,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెద్దయ్య,టివి రామాంజనేయులు, లక్ష్మన్న,సూరన్న,మస్తాన్,చాంద,రవి పాల్గొన్నారు.

## అలారుదిన్నెలో డెంగ్యూ కేసు నమోదు

**దేవనకొండ,మే 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అలారుదిన్నె గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైనట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7సం॥ల బాలికకు డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఉండడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో వారి ఇంటి పరిసరాలు శుభ్రం చేయించి చుట్టుపక్కల ప్రాంతాల్లో స్ప్రేయింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామ్మోహన్,ఏఎన్ఎం,ఆశలు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న బ్యాంకు మేనేజర్



**ఆదోని,మే 30,ప్రభాతవార్త :** పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు మేనేజర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాడ్ ఇస్మాయిల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి యువజన స్కీం కింద జిల్లా పరిశ్రమల ద్వారా రూ.25లక్షల రుణాలు మంజూరైందన్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో పిఎంఈజిపి ఆన్‌లైన్ ద్వారా డిఐసి కర్నూలు వారు ఆదోని బ్రాంచ్ బ్యాంక్ ఆఫ్ బరోడాకు పంపించారన్నారు. అయితే బ్యాంకు మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్ యూనిట్ క్లాత్ తయారు చేయడానికి బాడుగలు తీసుకున్నామని మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్ ఇన్‌స్పెక్షన్ కూడా చేశారన్నారు. ఇంటి డాక్యుమెంటు,లాయర్ లీగల్ ఒపీనియన్ వ్యాలువేషన్ ప్రాపర్టీ షూరిటీ చూపించినా లోన్ మంజూరు చేయలేదన్నారు. బ్యాంకు మేనేజర్ గత 6 నెలల నుంచి తిప్పుకుని ప్రధానమంత్రి చెప్పినా,బ్యాంక్ చైర్మన్ చెప్పినా ఇవ్వనని చెప్పడం జరిగిందని వాపోయాడు. మేనేజర్ ముస్లిం మైనార్టీకి ఇవ్వను బ్యాంకుకు రాకూడదని అంటున్నారని తక్షణమే మేనేజర్,ఫీల్డ్ ఆఫీసర్ మీద చర్యలు తీసుకుని బదిలీ చేయాలన్నారు. ఈ విషయాన్ని ఆర్‌బిఐ బ్యాంకు చైర్మన్‌కు ఆర్‌టిఐ ద్వారా తెలిపామన్నారు. మాకు యూనిట్ బాడుగ,లాయర్ ఖర్చులు,డాక్యుమెంట్ ఖర్చులు దాదాపు రూ.1లక్ష నష్టం వచ్చిందన్నారు. సంబంధిత బ్యాంకు అధికారులు,కలెక్టర్ రుణాలు ఇవ్వమని చెప్పినా బ్యాంకులు నిరాకరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బ్యాంకు మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజల ఆకాంక్షల అక్షర జాబిల్లి వార్త-తహశీల్దార్ రాజేశ్వరి

### -వార్త 27వ వార్షికోత్సవ పుస్తకాన్ని ఆవిష్కరించిన తహశీల్దార్ రాజేశ్వరి

**వెల్దుర్తి,మే30,ప్రభాతవార్త :** ప్రజల ఆకాంక్షల అక్షర జాబిల్లి వార్త జాతీయ తెలుగు దినపత్రిక అని మండల తహశీల్దార్ పి.రాజేశ్వరి అన్నారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వార్త 27వ వార్షికోత్సవ పుస్తకాన్ని తహశీల్దార్ రాజేశ్వరి,మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్‌కలాం,విఆర్వోలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అన్ని వర్గాల సమాచారం అందిస్తూ ఇప్పటికి పత్రికా విలువలు కాపాడుతూ అన్ని సమాచారాలు తెలిపే పత్రికలా ప్రజల మనస్సులో స్థిరపడిందన్నారు.ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిలా వుంటూ వస్తుందన్నారు.ఈ సందర్భంగా వార్త యాజమాన్యానికి పాత్రికేయులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్‌కలాం,విఆర్వోలు బి.వి.రమణారెడ్డి,రామక్రిష్ణారెడ్డి,మహేష్,రాఘవేంద్ర,ఉమ్మన్న,యల్లక్రిష్ణ,రామక్రిష్ణ,మౌలాలి, సురేష్,మద్దిలేటిస్వామి. పాత్రికేయుడు షేక్.అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజులు మృత్యువుతో పోరాడిన చిన్నారి





**అవుకు,మే30,ప్రభాతవార్త:** అవుకు రిజర్వాయర్‌లో బోటింగ్‌కు వచ్చిన హెడ్‌కానిస్టేబుల్ రసూల్ బాషా కుటుంబానికి చెందిన ముగ్గురు బోటు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.బోటులో 12 మంది ప్రయాణిస్తుండగా ముగ్గురు మృతి చెందగా 9మంది ప్రాణాలతో బయటపడిన విషయం కూడా తెలిసిందే.ఈ 9 మందిలో అశ్వికా అనే 9నెలల చిన్నారి కూడా ప్రమాదంలో చిక్కుకుని అపస్మారక స్థితిలో ఉండడం గమనించిన 108 అంబులెన్స్ ఈఎంటీ జనార్ధన్‌రెడ్డి సీపీఆర్ చేస్తూ నంద్యాల హృదయనంద ఆసుపత్రికి తీసుకువెళ్లారు.అక్కడ 15 రోజులపాటు నయన్ బాబా(చిల్డ్రన్స్ స్పెషలిస్ట్)మెరుగైన వైద్యం అందించడంతో ఆ చిన్నారి ప్రాణంతో సురక్షితంగా మంగళవారం బయటపడినట్లు వైద్యులు తెలిపారు.ప్రాణాలతో బయటపడ్డ చిన్నారిని కుటుంబ సభ్యులకు వైద్యులు అప్పజెప్పారు.చాకచక్యంగా వ్యవహరించిన అంబులెన్స్ సిబ్బంది జనార్ధన్‌రెడ్డి,రాముడులను అవుకు మండల జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కుటుంబ సభ్యులు,వైద్యులు కూడా 108సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో మూడు మండలాల్లో గృహనిర్మాణాల పురోగతి తక్కువగా ఉంది -జిల్లా కలెక్టరు



**నంద్యాల, మే 30, ప్రభాతవార్త:** జగనన్న లేఅవుట్‌లలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలు జమాఖర్చుల వివరాలను అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ హౌసింగ్, ఇంజనీరింగ్, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్‌లో జగనన్న లేఅవుట్‌ల గృహనిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి అయిన వాటి వివరాలు జమచేయాలన్నారు. ప్రతిరోజు రూ.2 కోట్లకు సంబంధించిన బిల్లులను అప్లోడ్‌చేయాలని కలెక్టరు ఆదేశించారు. నందికోట్కూరు అర్బన్ రూరల్,జూపాడు బంగ్లా, ఆత్మకూరు అర్బన్ రూరల్‌లో పురోగతి తక్కువగా ఉందని వచ్చే వారానికి పురోగతి చూపాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ గ్రామ్ గ్రామీణ ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన 12,967 గృహాలలో 9018 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని ఇంకా ప్రారంభించని 3949 గృహాలను వెంటనే గ్రౌండ్‌లోకి తీసుకురావాలని హౌసింగ్ అధికారులను కలెక్టరు ఆదేశించారు. విడియోకాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పిడి రామశేషు, ఈఈ మాధవరావు, జిల్లాలోని 29 మండలాల నుంచి తహశీల్దార్‌లు,ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న స్పీకరు తమ్మినేని - ఏవీ.సుబ్బారెడ్డి



**నంద్యాల టెక్కె, మే 30, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు భద్రతపై శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారాం మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఆయన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని తెలుగుదేశం పార్టీ సీనియరు నాయకులు ఏవీ.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గౌరవప్రదమైన స్పీకరు పదవిలో ఉండి బ్లాక్ కమాండోలను తీసివేస్తే చంద్రబాబు ఫినిష్ అవుతాడని మాట్లాడడం స్పీకరు పదవిని అగౌరవ పరిచే విధంగా ఉందన్నారు. తుమ్మితే ఊడిపోయే స్పీకరు పదవిలో కొనసాగుతున్న తమ్మినేని మతి చెడి మాట్లాడుతున్నాడని అన్నారు. వైసీపీ నాయకులు చంద్రబాబునాయుడపై చేస్తున్న కుట్రలో భాగంగా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నట్లు తెలుస్తోందని చంద్రబాబునాయుడుకు కేంద్రం జడ్‌ప్లస్ కేటగిరి భద్రతను కేటాయించడంపై విమర్శలు చేయడం దురదృష్టకరమన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ వైసీపీ నేతలకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి మెప్పు కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మతి భ్రమించి మాట్లాడుతున్న స్పీకరు తమ్మినేని సీతారాంను ఎర్రగడ్డ పిచ్చాసుపత్రికి తరలించి వైద్యం చేయించాలని ఏవీ.సుబ్బారెడ్డి హితవు పలికారు.

## సంక్షేమ పథకాలే విజయానికి నాంది

### - వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు బి వై రామయ్య, ఎమ్మెల్యే కాటసాని



**కల్లూరు, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ విజయానికి నాంది పలుకుతాయని వైయస్ఆర్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు నగర మేయర్ బి వై రామయ్య, నంద్యాల జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాలుగు సంవత్సరాలు పూర్తిన సందర్భంగా మంగళవారం 29వ వార్డు శరీన్ నగర్‌ఓ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద సంబరాలు జరుపుకున్నారు. తొలుత వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా బి వై రామయ్య మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సిఎం వైయస్ జగన్ నాలుగేళ్ళ పాలన సాగిందని ప్రతిరోజో ఏదోక సంక్షేమ పథకం అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. గ్లోబల్ సమ్మిట్‌తో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వైయస్ జగన్ సర్కార్ సాధించిందన్నారు. వందకు పైగా పథకాలతో రూ.2.5 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలను పేదలకు ప్రభుత్వం అందజేసిందన్నారు. ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల్లో ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన హామిల్లో 98 శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌దే అన్నారు. కులం, మతం, వర్గం, ప్రాంతం చూడకుండా సంక్షేమ పథకాలను అందజేసినట్లు పేర్కొన్నారు. పేదరికం నుంచి కుటుంబాలను పైకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతికుటుంబ భవిష్యత్తు బాగుండాలనే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతరెడ్డి, మహిళా విభాగం జోనల్ ఇంచార్జీ గాజుల శ్వేతారెడ్డి, కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, జయరాముడు, వైజ ఆరుణ, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలిచేది వార్త -ఎమ్మెల్యే

**నందికొట్కూరు,మే 30,ప్రభాతవార్త:** నిరంతరం ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారం కోసం వార్త



తెలుగు దిన పత్రిక కృషి చేస్తుందని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వార్త 27వ వార్షికోత్సవం బుక్‌లెట్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు వార్త దిన పత్రిక వాస్తవాలు రాస్తు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తున్నదని, వార్తకు తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఆర్.సి.ఇన్‌చార్జ్ జి,రామాంజనేయులు, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ రమాదేవి, రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ సుకూర్‌మియ్య, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, 2వ వార్డు కౌన్సిలర్ జాకీర్ హుశ్సేన్, వైకాపా నాయకులు రిటైర్డ్ ఎస్సై జాన్, డా.వనజ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో 16 మంది డీబార్ -1585 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, మే 30, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాలో మంగళవారం ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల్లో 16 మంది విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతూ డీబార్ అయినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. మొదటి సంవత్సరంలో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకరు డీబార్ అయ్యారు. రెండవ సంవత్సరం విద్యార్థులు నందికోట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 15 మంది మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతూ డీబార్ అయ్యారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 87 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు సజావుగా నిర్వహించారు. మొదటి జనరల్ విద్యార్థులు 15532 ధరఖాస్తు చేసుకోగా 14582 హాజరయ్యారు. 950 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 558 మంది ధరఖాస్తు చేసుకోగా 468 మంది హాజరయ్యారు. 90 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెండవ ఏడాది జనరల్ విద్యార్థులు 5893 మంది ధరఖాస్తు చేసుకోగా 5381 హాజరయి 512 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 270 మంది ధరఖాస్తు చేసుకోగా 237 మంది హాజరయి 33 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ఆర్ఐఓ 8, డివిఇఓ 10,హెచ్‌పిసి 7, డిఇసి 8, ఫ్లయింగ్‌స్క్వాడ్ 41, సిట్టింగ్‌స్క్వాడ్ 16, కస్టోడియన్ అధికారులు 22 పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## రాష్ట్రాభివృద్ధి సి.యం.తోనే సాధ్యం -ఎమ్మెల్యే



**నందికొట్కూరు,మే 30,ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి సి.యం.వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వై.యస్.ఆర్.సి.పి.ప్రభుత్వం నాలుగ ఏళ్ళు పూర్తి అయిన సంధర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని ఆర్థికంగా చిన్నాభిన్నం చేశాయని, వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి అధికారం చేపట్టాక ఇచ్చిన హామీలను నెరవేరుస్తు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని, దీనిని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లుతున్నాయన్నారు. నాలుగు ఏళ్ళుగా ఇచ్చిన ఏఒక్క హామీని కూడ నిర్లక్ష్యం చేయలేదని, ఇప్పటికే 95శాతం పూర్తి చేశారని, కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డిని మరో సారి ఆశీర్వదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ సుకూర్‌మియ్య, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ రమాదేవి, కౌన్సిలర్ జాకీర్‌హుశ్సేన్, వైకాపా నాయకులు రిటైర్డ్ ఎస్సై జాన్, డా.వనజ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ; ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

### - నదిచాగి గ్రామంలో ముగిసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**కౌతాళం, మే30, ప్రభాతవార్త ;** ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నదిచాగి గ్రామంలో చివరిరోజు మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, రాష్ట్ర యూత్ వైసీపీ కార్యవర్గ సభ్యులు వై.ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడపగడపకు తిరుగుతూ లబ్ధిదారులకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ వారికి ఉన్న సమస్యల గురించి ఆరా తీశారు. బసవేశ్వర నగర్ కాలనీలో గడపగడపలో ప్రజలు తమ కాలనీకి విద్యుత్ స్తంభాలు తాగునీరు, డ్రెయినేజీ, రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే తాగునీరు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్డు నిర్మాణానికి కొంత సమయం పడుతుందని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగించుకునిఇ సచివాలయంలో ఏర్పాటు చేసిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది వలంటీర్లు, గ్రామ నాయకులు సర్పంచ్, ఎంపీటీసీలు, గృహ సారథులు, గ్రామ కన్వీనర్లను సమన్వయం చేసుకుంటూ ప్రతి లబ్ధిదారుడికి మేలు జరిగేలా చూడాలని సూచించారు. వలంటీర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ లంచాలకు తావు లేకుండా నాయకుల సూచనల మేరకు లబ్ధిదారులకు మేలు జరిగేలా విధులు నిర్వహించాలని సచివాలయ సిబ్బంది గానీ, వలంటీర్లు గానీ మీ విధుల్లో నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సచివాలయానికి ఇచ్చే రూ.20 లక్షల నిధులను ప్రస్తుతం ఉన్న సమస్యలను తీర్చడానికి ఉపయోగించాలని ఎమ్మెల్యే చెప్పారు. దీంతో ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దిగ్విజయంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేదికపైన భారీ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి, ఉరుకుంద ఈరన్నస్వామి ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజుగౌడ్, అమరేష్, కో-ఆప్షన్ మెంబర్ మాబుసాబ్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, రామన్నగౌడ, ఎంపీడీఓ, తహసీల్దార్ రమేష్‌రెడ్డి, హౌసింగ్ డీఈ, పీఆర్ ఏఈ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి శేషాద్రి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాస్తవాలు రాసే దినపత్రికలకే మనుగడ ; ఈఓ వాణి





**కౌతాళం, మే30, ప్రభాతవార్త ;** వాస్తవాలు రాసే దినపత్రికలకే మనుగడ ఉంటుందని ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థాన ఈఓ వాణి, ఖాదర్‌లింగస్వామి దర్గా పీఠాధిపతి సయ్యద్‌మున్నాబాషా పేర్కొన్నారు. ప్రజల మనోభావాలను తెలుసుకొని వారి సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి నిరంతరం శ్రమించే పత్రిక, జాతీయ వార్తా దినపత్రిక అని చెప్పారు. మంగళవారం వార్త 27వ వార్షికోత్సవ పుస్తకావిష్కరణను ఆలయ ఈఓ వాణి, ఖాదర్‌లింగస్వామి దర్గా పీఠాధిపతి సయ్యద్‌మున్నాబాషా చేతులమీదుగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల విశ్వసనీయతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఇప్పటికీ వార్త దినపత్రిక కథనాలు తనదైన శైలిలో ప్రచురిస్తూ అందరి మన్ననలను పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్త విలేకరి ఆరీఫ్, ఉదయం విలేకరి ముక్తార్‌బాషా, ఆంధ్ర అక్షర విలేకరి అంజి తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కరచినా ..అధికారులకు కనికరం లేదా..?

**- కౌన్సిల్‌లో అధికారులను ప్రశ్నించిన టిడిపి కౌన్సిలర్ దయాసాగర్**

**- సమాధానం చెప్పకుండా బెల్ కొట్టి ముగించిన కౌన్సిల్ సమావేశం**



**ఎమ్మిగనూరు,మే 30 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని ముగతి పేట కాలనీలో గత కొద్ది రోజుల క్రితం రెండేళ్ల చిన్నారిపై కుక్క దాడి చేసిన విషయంపై మంగళవారం మునిసిపల్ కార్యాలయం నందు నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో టిడిపి కౌన్సిలర్ దయాసాగర్ ప్రశ్నింగా అందుకు ఛైర్మన్, అధికారులు సమాదానం చెప్పకుండా బెల్ కొట్టి సభ ముగించడంతో ఛైర్మన్, అధికారులపై రెండేళ్ల చిన్నారిపై కుక్క కరచినా అధికారులకు కనికరం లేదా..? అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిసిపల్ కౌన్సిల్ సమావేశం నందు 23 అంశాలతో కూడిన అజెండాను మునిసిపల్ వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. దీంతో టిడిపి కౌన్సిలర్ దయాసాగర్ మాట్లాడుతూ బకాయి ఉన్న జకాత్ వసూళ్ల మొత్తాన్ని మునిసిపల్ అధికారులు వసూళ్ల చేయాలన్నారు. మునిసిపల్ దుకాణలకు బకాయి ఉన్న అద్దెలను వసూలు చేయాలని, కొంతమంది అధికార పార్టీకి చెందిన వ్యక్తులు మునిసిపాలిటీకి ఏలాంటి అద్దె చెల్లించకుండా ఉన్నారని తెలిపారు. సామాన్యులకు మాత్రం మునిసిపల్ కార్యాలయానికి వచ్చిన నూతన కమిషనర్లు ఒక్కొక్క రూల్స్ పెడుతూ దుకాణా దారులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. అధికార పార్టీ నాయకుల దుకాణాలకు ఒక లెక్క, సామాన్యుల దుకాణా దారులకు మరో లెక్క వంటి నిబంధనలను ఎత్తివేసి అందరికి ఒకే నిబంధనలు పెట్టి మునిసిపల్ దుకాణాల నుంచి బాడుగలు వసూలు చేయాలన్నారు. అంతేకాకుండా పట్టణ అభివృద్ధి గురించి మునిసిపల్ కార్యాలయంలో సమాచారం కోసం వస్తే వివిధ సెక్షన్‌లలో అధికారులు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమాచారం ఇవ్వడం లేదని వాపోయారు. అదేవిధంగా పట్టణంలో వివిధ కాలనీల సమస్యలపై ప్రస్తావించగా అందుకు మునిసిపల్ ఛైర్మన్ సమయం లేదు త్వరగా వెళ్లాలి అంటూ కుక్కల దాడిలో గాయపడిన బాలుడికి ఆర్థిక సహాయం అందించి పట్టణంలో కుక్కలను బెడద తగ్గించాలని కోరగా అందుకు మునిసిపల్ ఛైర్మన్ బెల్ కొట్టి సమాదానం తెలపకుండా అధికారులు వెళ్లిపోవడం పట్ల ఆగౌరవంగా ఉందని తెలిపారు. కౌన్సిల్ సమావేశం అనంతరం బయటకు వచ్చిన మునిసిపల్ కమిషనర్ కుక్కలను ఆరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలపడంతో టిడిపి కౌన్సిలర్ దయాసాగర్ ఆదేవిషయం కౌన్సిల్ లో ఎందుకు తెలుపలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## నాణ్యతా విత్తనాలు మాత్రమే విక్రయించాలి-ఎడిఎ

**గుండుపాల(కోవెలకుంట్ల) మే 30,ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ అరంభము అవుతున్న ఒదున రైతులకు నాణ్య మైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని అళ్లగడ్డ ఎడిఎ రాంమోహన్‌రెడ్డి చెప్పారు. మంగలవారము దొర్నిపాడు మండలంలో ఎఓ శ్రీకృష్ణతో కలిసి గుండుపాపల, దొర్నిపాడు గ్రామాల్లోని విత్తనాల దుఖాణా లను అయన తనికీ చేశారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ స్టాకు రిజిస్టరు, ధరల పట్టి బోర్డులను ఏర్పాట్లు చేయాలని చెప్పారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలని చెప్పారు.

## లక్ష్మినరసింహస్వామి హుండీ లెక్కింపు

**కౌతాళం, మే30, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్న స్వామి (లక్ష్మి నరసింహస్వామి) వారి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం ఆలయ ఈఓ వాణణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇందులో హుండీ ఆదాయం రూ.1,12,83,485, బంగారం 56 గ్రాములు, సిల్వర్ 16 కేజీల 400 గ్రాములు వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వినియోగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఆర్.నాగరాజుగౌడ్, జె.ఈరప్ప, ప్రధాన అర్చక మరియు ఎక్స్ అఫీషియో మెంబర్, పాలకమండలి సభ్యులు రెడ్డిగీత, బి.నరసింహులు, నరసమ్మ, ఎస్.లక్ష్మిరెడ్డి, ఎంకోబా, ఎస్ఐ టి.నరేంద్రకుమార్‌రెడ్డి, సిబ్బంది, జిల్లా దేవదాయశాఖ కార్యాలయం నుంచి సుబ్బరాయుడు, జూనియర్ అసిస్టెంట్, దేవస్థాన సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల దగ్గరకు చేర్చడంలో వలంటీర్లదే కీలకపాత్ర

**బేతంచెర్ల,మే30,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చడంలో వలంటీర్ల పాత్ర అనిర్వచనీయమని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని ఎంబాయి,పెండేకల్ గ్రామ పంచాయతీల్లోని వలంటీర్లను ఆయా గ్రామ సర్పంచ్‌లు యుగంధర్‌రెడ్డి,ఎం.రామక్కల అధ్యక్షతన సన్మానించడం జరిగింది.ప్రభుత్వం ప్రకటించిన సేవవజ్ర,సేవరత్న,సేవమిత్ర అవార్డుల్లో పెండేకల్‌కు చెందిన చంద్రనాయుడు అనే వలంటరీ సేవరత్న అవార్డును అందజేశారు. మిగిలిన 31 మంది వలంటీర్లకు సేవమిత్ర అవార్డును,ప్రశంసాపత్రాలను అందజేసి దుశ్శాలువలు,పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అయితే వాటిని నిజమైన లబ్దిదారులకు ఎలాంటి తారతామ్యలు లేకుండా చేరవేయడంలో వలంటీర్ల పనితీరు అనిర్వచనీయమని ఆయన అన్నారు.మరింత మెరుగ్గా వలంటీర్లు పనిచేయాలని ఆయన కోరారు. ఆయన తోపాటు వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి,ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యుడు ముర్తుజావలి, గూని నాగరాజు,పలువురు నాయకులు,కార్యకర్తలు,అధికారులు,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## కార్మిక రాజ్యంతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

**బేతంచెర్ల,మే30,ప్రభాతవార్త:** దేశంలో కార్మిక రాజ్యం అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.ఈశ్వరయ్య,సీఐటీయు జిల్లా నాయకులు వై.బి.వెంకటేశ్వర్లు,ఎల్లయ్యలు అన్నారు.సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక సీఐటీయు కార్యాలయం ఆవరణంలో సీఐటీయు జెండాను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి సీఐటీయు కార్మికుల కోసం అలుపెరగని పోరాటాలు చేసి ఎన్నో హక్కులను సాధించడం జరిగిందన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలోను సీఐటీయు పాత్ర కీలకమైందని వారన్నారు.స్వాతంత్ర్యం అనంతరం కార్మికుల హక్కుల కోసం అన్ని రకాలు కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు చేస్తూ కార్మికుల జీవితాల్లో ఎన్నో రకాల మార్పులను తెచ్చిన ఘనత సీఐటీయుదేనని వారన్నారు.సీఐటీయు ద్వారా సాధించిన కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ప్రజలందరూ ఐక్యమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు అనుబంధ సంఘాల నాయకులు రామాంజనేయులు,ఎస్‌కే బాషా,రాజబాబు,రమణ,నాగరాజు,రామచంద్రుడు, మహేశ్వరరెడ్డి, మద్దిలేటి,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన మండిగిరి సుంకులమ్మవ్వ దేవర మహోత్సవం

**ఆదోనిటౌన్, మే30, ప్రభాతవార్త ;** పట్టణంలోని ఆర్టీసీ కొత్త బస్టాండు రోడ్డులో ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ సమీపంలో వెలిసిన సుంకులమ్మవ్వ దేవర మహోత్సవం మంగళవారం ముగిసింది. వేకువజాము నుంచి అవ్వవారికి సప్త నది జలాలతో మహాభిషేకం, వస్త్రాలంకరణ, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి, కుంభోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తలకు భక్త బృందం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

## సర్వర్ డౌన్‌తో నిల్చిన రిజిస్ట్రేషన్లు

**కోడుమూరు, మే 30, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల నుంచి భారీగా భూముల వాల్యూవేషన్ ధరలు పెరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో రిజిస్ట్రేషన్ల కోసం గత రెండు రోజుల నుంచి స్థానిక రిజిస్టర్ కార్యాలయం దగ్గర ప్రజలు భారీగా చేరుకొని వారు అమ్ముకున్న, కొన్న భూములకు, ప్లాట్లు,తదితర ఆస్తుల క్రయ, విక్రయాలకు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు పోటెత్తుతున్నారు. పట్టణంలో 9 చోట్ల ఉన్న దస్తావేజులేఖర్ల కౌంటర్ల దగ్గర రెండు రోజుల నుంచి క్రయ,విక్రయాలకు సంబంధించిన వందకు పైగా డాక్యుమెంట్లను సిద్ధం చేసుకున్నారు. పోటీ పోటీగా రిజిస్ట్రేషన్లకు సంబంధించిన డాక్యుమెంట్లు తయారు చేసుకున్న వారంతా రిజిస్టర్ కార్యాలయంలో సర్వర్ పనిచేయడం లేదు. గత రెండు రోజుల నుంచి కార్యాలయం దగ్గర ప్రజలు సర్వర్ ఎప్పుడు పనిచేస్తుందో అని కార్యాలయం దగ్గరే గంటల తరపడి పడిగాపులు కాయాల్సి వస్తోంది. సాయంత్రం అయిన సర్వర్ పనిచేయక పోవడంతో ప్రజలు,రైతులు,రియల్టర్లు వెనుతిరిగి పోతున్నారు. వచ్చే నెలలో పెంచే భూముల ధరలు ఎలా ఉంటాయోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోడుమూరు రిజిస్టర్ కార్యాలయం పరిధిలో కోడుమూరు మండలం,దేవనకొండ,గోనెగండ్ల,క్రిష్ణగిరి మండలాల పరిధిలోని గ్రామాలు ఉన్నాయి. రిజిస్టర్ల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి సర్వర్ పనిచేయక పోవడంతో వ్యయప్రయాలకు గురి కావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈవిషయంపై ఇక్కడ పనిచేసే రిజిస్టర్ అధికారి సర్వర్ ఎప్పుడు పనిచేస్తే అప్పుడే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రారంభిస్తామని తెలపడంతో ప్రజలకు తీవ్ర నిరాషచెందాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఏది ఎమైన గత రెండు రోజుల నుంచి సర్వర్ డౌన్‌తో రిజిస్ట్రేషన్లు నిల్చిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## బ్రహ్మగుండంలో స్థల పరిశీలన

**వెల్దుర్తి,మే30,ప్రభాతవార్త :** స్థానిక శైవక్షేత్రమైన బ్రహ్మగుండంలో ఏపి టూరిజం శాఖతో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అన్నారు.ఆమె మంగళవారం వెల్దుర్తి మండలంలో సందర్శించారు.బ్రహ్మగుండంలో ఏపి టూరిజంతో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి స్థలాన్ని పరిశీలించారు.ముందుగా ఆలయ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ లాంఛనాలతో జెసికి అర్చకులు యార్లపాటి శ్రీధర్‌శర్మ,శివలు స్వాగతం పలికారు.బ్రహ్మేశ్వరస్వామి,అమ్మవారికి జెసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మండలంలోని కలుగోట్ల గ్రామంలో చేపడుతున్న భూముల రీసర్వే పనులను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీసర్వేకు రైతులు సహకారం అందించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ భూముల రీసర్వే పథకంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు మండల తహశీల్దార్ రాజేశ్వరి,మండల సర్వేయర్ హేమంత్‌రెడ్డి,బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,ఆర్ఐ అబ్దుల్‌కలాం,విఆర్వో రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మేనిఫెస్టో పై మహిళల హర్షం

**చాగలమర్రి,మే30,ప్రభాతవార్త:** రాజమండ్రిలో జరిగిన మినీ మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టో పై మంగళవారం సాయంత్రం పట్టణంలోని కుమ్మరివీధిలో మహిళలు చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ముల్లా అన్సర్ బాషా,తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు షేక్ మహబూబ్‌బీల ఆధ్వర్యంలో మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం చేశారు. మేనిఫెస్టోలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చంద్రబాబు పథకాలు అభినందనీయమన్నారు. టీడీపీ నాయకులు కొలిమి షరీఫ్,దాదాబీడి బాషా,గఫార్,ఉసేన్ పీరా,అజీమ్,నాగూర్ ,చాంద్‌బాషా,రఫి,మదార్ వలి,మగ్బుల్,రజియా,నసీమ్,నాగలక్ష్మి,తులశమ్మ,రాజ్యలక్ష్మి,సుజాత పాల్గొన్నారు.

